క్లుప్తంగా

సిరులతల్లికి పంచామృతాభిషేకం



కనకమహాలక్ష్మి

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో గురువారం త్రికాల పంచామృతాభిషేకం జరిపారు. ఈ సేవలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,000 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చు. ఈ ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకునే ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు బ్రాంచ్, అకౌంట్ నంబరు 060810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081లో చెల్లించవచ్చు. కార్యక్రమంలో ఆలయ ఈవో పి. శ్రీనివాసుల రెడ్డి, ఏఈవోలు కె. తిరుమలేశ్వరరావు, వెంపలి రాంబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ దాతృత్వం



దుర్గారావుకు చెక్కు అందజేస్తున్న రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ ప్రతినిధులు

దాబాగార్డెన్స్ : రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ అంధుడికి అండగా నిలిచింది. ఏయూలో లా చదివి పలువురికి స్ఫూర్తిగా నిలిచిన లా విద్యార్థి దుర్గారావును ఆర్థికంగా ఆదుకుంది. నాలుగేళ్ల అనంతరం తన కష్టాన్ని సర్టిఫికెట్ రూపంలో తీసుకుందామనుకున్న దుర్గారావు ఏయూకి రూ.లక్షా 50 వేలు చెల్లించాల్సి వచ్చింది. ఈ విషయం తెలిసి రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ డైరెక్టర్లు ఆశ జాస్తి, కరుణ పెద్ద మనసుతో స్పందించారు. అధైర్యపడొద్దంటూ రూ.లక్షా 50 వేల చెక్కును దుర్గారావుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధుడు దుర్గారావు రాబోయే కాలంలో వికలాంగుల కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించే తరుణంలో ఈ సర్టిఫికెట్ ఎంతో అవసరమన్నారు. నాలుగేళ్ల కోర్సుకు ప్రొఫెసర్ సత్యనారాయణ సహాయం చేస్తానన్న తరుణంలో ఆయన ఆకస్మికంగా చనిపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదని, ఇప్పటికే పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించినట్టు చెప్పారు. కార్యక్రమంలో శ్రావణి, ఎస్. శివ, శోభన్, సుధ, ధర్మేంద్ర, ఆర్‌వీఎస్ రాజు పాల్గొన్నారు.

ఊకదంపుడు ఉపన్యాసంతో విసిగించిన జనసేన అధినేత

- సభకు విచ్చేసిన వారిలో ఓటు హక్కు లేని వారే అధికం



పవన్ కల్యాణ్ సభలో ఎక్కువగా కనిపించిన ఓటు హక్కు లేని బాలురు

జగదాంబ : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ గురువారం జీవీఎంసీ 35వ వార్డు దుర్గాలమ్మ గుడి జంక్షన్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పదే పదే దేశ నాయకులు, సినీ గేయ రచయితల పేర్లు చెబుతూ ప్రజలను విసిగించారు. యువకులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తన పార్టీకి ఓటు వేయాలని ఎక్కడా అడగకుండా కాలర్ పట్టుకోండి.. డొక్క చించుతాం.. నార తీస్తాం అంటూ చెప్పిందే చెప్పి యువకుల భావోద్వేగాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. ఒక దానికి ఒకటి సంబంధం లేని విధంగా ప్రసంగించడంతో చాలా మంది వెనుదిరిగారు. ఈ సందర్భంగా గాజువాక, భీమవరం నుంచి తాను పోటీ చేసి ఓడిపోయిన బాధను ఆయన వెళ్లగక్కారు. ఒక్క సీటు గెలిచినా తాను అసెంబ్లీలో అడుగుపెట్టేవాడిని కదా అని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ సభకు విచ్చేసిన వారిలో ఓటు హక్కు లేని యువకులు కొందరైతే.. సినిమా నటుడైన ఆయనను చూడడానికి వచ్చిన వారే ఎక్కువగా ఉండటం కొసమెరుపు.

నిస్వార్థ సేవకుడికి.. అండగా నిలుద్దాం

- దోచుకోవడం.. దాచుకోవడమే బాబు పని
- దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్
- 29వ వార్డులో రెండో రోజు విస్తృత ప్రచారం



వాసుపల్లిని గజమాలతో సత్కరిస్తున్న కనకల ఈశ్వర్, పీతల వాసు తదితరులు



మండుటెండలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్, జాన్‌వెస్లీ, పార్టీ నాయకులు

దాబాగార్డెన్స్ : మహాత్ముల ఆశయాలు అనుసరిస్తూ ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్‌సీపీ దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 29వ వార్డులో గురువారం రెండో రోజు విస్తృత ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు పీతల వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాసుపల్లితో పాటు క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వద్ధాది మధుసూదనరావు, పలువురు పార్టీ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా వెంకటేశ్వరనగర్ సాగర్‌దుర్గా పాదాల వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రచారం ప్రారంభించారు. వార్డు పరిధి ఊటగెడ్డ నుంచి ప్రారంభమైన ప్రచారం గ్రాండ్ హోటల్ వెనుక భాగం, జిల్లా పరిషత్ అమెరికన్ ఓల్డేజీ హోమ్ మీదుగా వెంకటేశ్వరనగర్, కృష్ణానగర్ తదితర ప్రాంతాల్లో జరిగింది. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ దోచుకోవడం, దాచుకోవడమే చంద్రబాబు పని అన్నారు. బీజేపీతో జత కట్టి స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుతామని టీడీపీ ఎంపీ అభ్యర్థి భరత్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు వారి బూటకపు మాటలు నమ్మరాదన్నారు.

ఎమ్మెల్సీ ఇచ్చినా..

దక్షిణ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థికి వైఎస్సార్‌సీపీలో ఎమ్మెల్సీ ఇచ్చి ఉన్నత స్థానం కేటాయించినప్పటికీ పార్టీకి అన్యాయం చేశారన్నారు. మేనిఫెస్టోను చిత్తు కాగితంలా చూసే చంద్రబాబు, అతని బృందానికి, అదే మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించే జగనన్నకు సముద్రమంత తేడా ఉందన్నారు. జగనన్నను గెలిపించుకుంటే పరిపాలనా రాజధానిగా విశాఖను తీర్చిదిద్దుతారని తెలిపారు. పేదలకు విద్య, ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించి ఆర్థికంగా వృద్ధి చెందుతారన్నారు. రెండు ఓట్లలో ఒకటి రెండు సార్లు ఎంపీగా గెలిచిన మన విశాఖ ఆడపడుచు బొత్స ఝాన్సీకి, ఎమ్మెల్యేగా రెండో ఓటు తనకి ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కనకల ఈశ్వర్, నీలాపు లక్ష్మి, కోరాడ సురేష్, బెవర మహేష్, బుల్లెట్ రవి, అడపా శివ, తమ్మినేని శ్రీనివాస్, బొండాడ వెంకట్రావు, రమణ, యలమంచిలి సంతోష్, గండి అప్పలరాజు, డొప్ప సూరి, ఎర్రా బుజ్జి, నందవరపు శ్రీనివాస్, నందకిషోర్, కొంద్రు సతీష్, శివ, రామకృష్ణ, చల్లారావు, పెంటయ్య, నందకిషోర్, జయంతి, మహేశ్వరి, కమల, భారతి పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై ఉన్న అభిమానం నాపై చూపిస్తున్నారు..



చిన్నోడా.. జగన్ మామయ్యకు ఓటు వెయ్యమని అమ్మానాన్నాలకు చెప్పవా అంటూ చిన్నారితో ముచ్చటిస్తున్న వాసుపల్లి

యాదవులు అధిక సంఖ్యలో ఉండే 29వ వార్డు ప్రజలు సీఎం జగన్‌పై ఉన్న అమితమైన ప్రేమ, అభిమానం తనపై చూపిస్తున్నారని వాసుపల్లి సంతోషం వ్యక్తం చేశారు. ఈ వార్డులో ఉన్న యాదవ కులస్తులు వైఎస్సార్‌సీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆ వర్గానికి సముచిత స్థానం కల్పించింది జగన్‌మోహన్‌రెడ్డేనని చెప్పారు. ప్రచారం కోసం వచ్చిన వాసుపల్లికి వార్డు ప్రజలు అపూర్వ సాగతం పలికారు.



వెంకటేశ్వరనగర్ సాగర్‌దుర్గా పాదాల వద్ద ప్రచారాన్ని ప్రారంభిస్తున్న వాసుపల్లి



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తూ..

బాబూ.. నీ కళ్లు చల్లబడ్డాయా?



పెన్షన్ కోసం బారులుతీరిన వృద్ధులు

- సమయానికి పెన్షన్ అందక పండుటాకుల ఆక్రోశం
- బాబు కుయుక్తులకు తాము నరకం అనుభవిస్తున్నామని ఆవేదన
- ఓటుతో తప్పక బుద్ధి చెబుతామని హెచ్చరిక

దాబాగార్డెన్స్ : చంద్రబాబుపై పండుటాకులు మండిపడుతున్నారు. నిప్పులు చెరిగే ఎండలో పెన్షన్ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగే అవస్థ తెచ్చిపెట్టాడంటూ శాపనార్థాలు పెడుతున్నారు. జగన్ పాలనలో ఐదేళ్లు కడుపులో చల్ల కదలకుండా ఇంటి దగ్గరే వలంటీర్ల ద్వారా పింఛన్లు అందుకునే వారమని.. అది చూడలేని చంద్రబాబు కళ్లలో నిప్పులు పోసుకున్నాడని దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ వృద్ధాప్యంలో తాము ఎంత బాధపడుతున్నామో ఏసీ కార్లలో తిరిగే నీకేం తెలుసు? అని బాబుని ఆడిపోసుకుంటున్నారు.

బాబు ప్రభుత్వం కూలాకే మంచి రోజులు..

నీ పాలనలో ఎలాగూ మాకు సరిగ్గా పింఛన్ రాలేదు. నీ ప్రభుత్వం ఎప్పుడైతే కూలిందో.. అప్పటి నుంచీ మాకు మంచి రోజులు వచ్చాయి. సంతోషంగా ఇంటి వద్దకే జగన్‌బాబు పింఛన్ పంపేవాడు. నువ్వు, నీ మనుషులు పెట్టిన పితలాటకం వల్ల అది కాస్త చేజారిపోయింది. మా ఇళ్లకు వలంటీర్లను రానీకుండా చేశావ్. పోనీ సచివాలయాలకు వెళ్లి తీసుకుందామంటే.. అది కూడా చెడింది. ఇప్పుడు బ్యాంకుల్లో పెన్షన్లు వేశారంట. అది తెలిసి తెల్లారే బ్యాంకు దగ్గరకి పరుగులు తీశాం. పనివేళలు మొదలయి సిబ్బంది వచ్చేంత వరకూ ఎదురు చూశాం. బ్యాంకు ఉద్యోగులు అన్నీ సర్దుకుని తీరిగ్గా మా పేర్లు చూసి డబ్బులు పడలేదని చావు కబురు చల్లగా చెప్పారు. సచివాలయానికి వెళ్లి కనుక్కోమన్నారు. అగ్గిలా మండిపోతున్న ఎండలో వచ్చిన మేము మళ్లీ అదే ఎండలో సచివాలయానికి ఏం వెళ్లగలం. మాలాంటి ముసలాళ్లను ఇలా బాధలు పెట్టడం నీకు తగునా బాబూ? ఇప్పుడు నీ కళ్లు చల్లబడ్డాయా? అంటూ వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దరఖాస్తులు నింపమని ప్రాధేయపడుతూ..



బ్యాంకుకు వచ్చిన యువకుడితో విత్‌డ్రా ఫారం నింపించుకుంటున్న వృద్ధులు

పెన్షన్ల కోసం బ్యాంకులకు వచ్చిన వృద్ధులు నిబంధనల ప్రకారం నింపాల్సిన దరఖాస్తు ఫారాలను పూర్తి చేయలేక నానా అగచాట్లు పడుతున్నారు. బ్యాంకుకు వచ్చిన యువతీ యువకులను తమ దరఖాస్తులు నింపాల్సిందిగా ప్రాధేయపడుతున్నారు.

ఘనంగా శ్రీరామనవమి 16 రోజుల పండగ



ప్రత్యేక అలంకరణలో సీతారామలక్ష్మణులు

అల్లిపురం : ఈ నెల 17వ తేదీన శ్రీరామనవమి ఉత్సవాలు టూటౌన్ దరి శ్రీ శివరామకృష్ణ దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. దీంట్లో భాగంగా గురువారం దేవస్థానం అర్చకుడు భార్గవ శర్మ ఆధ్వర్యంలో 16 రోజుల పండగను కూడా కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు చేశారు. అనంతరం భక్తులకు తాంబూలాది, కుంకుమ, చందనం వితరణ జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రసాదాలు స్వీకరించారు.

సైనిక్ శిబిరానికి ముగ్గురు విద్యార్థుల ఎంపిక

సీతంపేట: అక్కయ్యపాలెం ఎన్‌జీజీవోస్ కాలనీ జీవీఎంసీ హైస్కూల్‌కు చెందిన ముగ్గురు ఎన్‌సీసీ విద్యార్థులు ఎస్.కె.చాందిని, అమలాపురపు దినేష్, పిట్టా పవన్‌కుమార్ ఆల్ ఇండియా సైనిక్ క్యాంప్‌నకు ఎంపికయ్యారు. ఈ నెల 3 నుంచి జూన్ 30 వరకు వివిధ స్థాయిల్లో ఈ క్యాంప్ జరగనుందని పాఠశాల ఎన్‌సీసీ అధికారి ఎం.ఎస్.వి. విశ్వనాథం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు పెద్దాపురంలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ శిబిరంలో విజయం సాధించిన వారు తిరుపతి, సికింద్రాబాద్, ఢిల్లీ స్థాయి వరకు వెళ్లే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా గురువారం ముగ్గురు విద్యార్థులను యూనిట్ కమాండర్ కల్నల్ అజయ్‌కుమార్, పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనరస అభినందించారు.

డెంగ్యూ, మలేరియా నియంత్రణకు యాక్షన్ ప్లాన్



మాట్లాడుతున్న జోనల్ మలేరియా అధికారి డాక్టర్ శాంతిప్రభ

దాబాగార్డెన్స్ : మలేరియా, డెంగ్యూ కేసులను నియంత్రించడానికి మైక్రో లెవెల్ కార్యాచరణను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని ఆరు జిల్లాల జోనల్ మలేరియా అధికారి డాక్టర్ శాంతిప్రభ అన్నారు. రంగిరీజువీధి యూపీహెచ్‌సీలో గురువారం జీవీఎంసీ జోన్ 4 స్థాయిలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జబ్బర్‌తోట, రంగిరీజు వీధి, ప్రసాద్ గార్డెన్స్ ప్రాంతాల్లో డెంగ్యూ , మలేరియా జ్వరాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, వాటిని నియంత్రించడానికి జీవీఎంసీ మలేరియా సిబ్బంది, యాంటీ లార్వా ఆపరేషన్స్ సిబ్బంది, జిల్లా మలేరియా విభాగం, యూపీహెచ్‌సీ సిబ్బంది సమన్వయంతో పని చేసి లార్వా దశలోనే దోమల పెరుగుదలను నియంత్రించాలన్నారు. ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు, జీవీఎంసీ యాంటీ లార్వా సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి నీటి నిల్వలను పరిశీలించి దోమలు పెరుగుతున్నట్టయితే వాటిని నిర్మూలించాలని సూచించారు. జిల్లా మలేరియా అధికారి తులసీరాజ్ మాట్లాడుతూ యాంటీ లార్వా ఆపరేషన్స్, ఫీవర్ సర్వే సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా కేసులు నమోదు అవుతున్న హాట్‌స్పాట్లను గుర్తించామని, ఆయా ప్రాంతాల్లో యాక్షన్ ప్లాన్ పక్కాగా అమలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవోలు నగేష్ పట్నాయక్, తిరుపతిరావు, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది, యూప్‌హెచ్‌సీ వైద్యాధికారి, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

దాబాగార్డెన్స్ : ఓటే వజ్రాయుధం అని వైఎస్సార్‌సీపీ దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓట్ ఫర్ బెటర్ ఫ్యూచర్ పోస్టర్‌ను వాసుపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం, రాష్ట్రం బాగుపడాలంటే ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌ఎస్‌ఐ జాతీయ సెక్రటరీ జనరల్ పీఎల్‌కే మూర్తి, విశాఖపట్నం చాప్టర్ అధ్యక్షుడు ఎంకేవీఎల్ నరసింహం, జాతీయ ఉపాధ్యక్షుడు (సౌత్) యూఎస్ శర్మ, సభ్యులు బి.విజయప్రసాద్, వాగ్దేవి సత్యనారాయణ, పీఆర్ మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలంటే మతం కాదు మానవత్వం

ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ



ఎంపీ అభ్యర్థి ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లిని సత్కరిస్తున్న ముస్లిం నాయకులు

అల్లిపురం : భిన్నత్వంలో ఏకత్వంగా ఉండే భారత్‌లో ముస్లింలకు ప్రత్యేక స్థానం ఉందని, వారిది మతం కాదు మానవత్వం అని విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. దక్షిణ నియోజకవర్గంలో ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వద్ద మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ నాసీర్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆమెతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్, ప్రముఖ ప్రవచనకర్త సిరజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ దివంగత నేత వైఎస్సార్ ముస్లింలకు అందించిన నాలుగు శాతం రిజర్వేషన్లు తొలగిస్తామని బహిరంగంగా చెబుతున్న బీజేపీతో జత కలిసిన టీడీపీ, జనసేన పార్టీలకు ముస్లింలందరూ గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. వాసుపల్లిని, తనను గెలిపించాలని ముస్లింలను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తే ఐదేళ్ల అభివృద్ధికి బాట వేసినట్టేనని అన్నారు. ప్రవచనకర్త యుఆర్ సిరాజ్ రెహమాన్ మాట్లాడుతూ ముస్లింలంతా వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలన్నారు. ఇక్కడ ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, దక్షిణ పరిశీలకులు ద్రోణంరాజు శ్రీవత్సవ్, డాక్టర్ జహీర్ అహ్మద్, అఫ్సర్‌ఖాన్, సబీరా బేగం, కె.వి. బాబు, 54వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ కార్యదర్శి ఖాజావల్లి, దక్షిణ మైనార్టీ నాయకులు ముజీబ్‌ఖాన్, మూగి శ్రీనివాస్, కొల్లి సింహాచలం పాల్గొన్నారు.

ప్రచార పర్వం



33వ వార్డు అమ్మవారివీధిలో ముత్తాబత్తుల రమేష్‌తో కలిసి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరిపల్లి రాము తదితరులు



31వ వార్డు పరిధిలోని గొల్లలపాలెం, శెట్టిబలిజ సంఘం, విశ్వనాథ్‌రోడ్డు, చాకలిపేట, ఎల్లమ్మతోట, సూర్యాబాగ్, కనకలవీధి ప్రాంతాల్లో దొడ్డి బాపూ ఆనంద్ ప్రచారం చేశారు.

దక్షిణలో వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం జోరందుకుంది. ఉదయం, సాయంత్రం ముఖ్య నాయకులు, కార్యకర్తలు గడప గడపకు విస్తృత ప్రచారం నిర్వహించారు.
అల్లిపురం/దాబాగార్డెన్స్/జగదాంబ/మహారాణిపేట



34వ వార్డు లక్ష్మీదేవిపేటలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ తోట పద్మావతి, లింగం శ్రీనివాస్ తదితరులు



36వ వార్డు పరిధి మంథా వారి వీధిలో నియోజకవర్గ పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్, కార్పొరేటర్ మేరీజోన్స్, నాయకుడు మాసిపోగు రాజు తదితరులు ప్రచారం చేశారు.



దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ సతీమణి ఉషశ్రీ 30వ వార్డు పరిధి జాలరిపేట, తాడివీధి, కుమ్మరివీధి ప్రాంతాల్లో కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నంతో కలిసి ప్రచారం చేశారు.



వాసుపల్లి కోడలు రాశి 35వ వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డితో కలిసి వెలంపేట, మంచాల వీధి, పండావీధి, లక్ష్మీ నగర్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు.

సీఎం జగన్ పాలనకు జేజేలు

వైఎస్సార్‌సీపీలో చేరుతున్న పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు



పార్టీలో చేరిన 33వ వార్డు జనసేన కార్యకర్తలతో వాసుపల్లి, గిరిధర్

అల్లిపురం : జీవీఎంసీ 33వ వార్డు నుంచి జనసేన పార్టీకి చెందిన క్రియాశీలక నేతలు గంపల గిరిధర్ ఆధ్వర్యంలో గురువారం పార్టీలో చేరారు. సింగంశెట్టి దేవి, నెమపు సునీత, సింగంశెట్టి నాగేశ్వరరావు సమక్షంలో 60 మంది వైఎస్సార్‌సీపీ చేరారు. వారికి కండువా కప్పి వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ అబద్ధాల చంద్రబాబు, అతని బృందానికి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి సముద్రమంత తేడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్, రామానంద్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన 200 మంది కలాసీలు..

జగదాంబ : వైఎస్సార్‌సీపీలో 200 మంది కలాసీలు చేరారు. గురువారం జీవీఎంసీ 35వ వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ కోడలు రాశి కలాసీలకు కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వాసుపల్లి కోడలు రాశి సమక్షంలో పార్టీలో చేరిన ఫ్రూట్‌మార్కెట్ కలాసీలు

డాక్టర్ సూర్యారావుకు దాసరి అవార్డు

కంచరపాలెం: వైద్య రంగంలో విశేష సేవలందించిన 'పద్మశ్రీ' డాక్టర్ కూటికుప్పల సూర్యారావును దాసరి ఫిల్మ్ అవార్డు వరించింది. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ కూటికుప్పల సంతోషం వ్యక్తం చేశారు.